
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com


17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


సోమవారం 2 సెప్టెంబర్ 2024


## భారీ వర్షాలపై...

## మంత్రి కలెక్టర్‌తో సమీక్ష



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : భారీ వర్షాలపై సంగారెడ్డి జిల్లాలో ప్రస్తుత పరిస్థితిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో సమీక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని మంత్రి కలెక్టర్ ను ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఆదివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. మరోవైపు.. సీఎస్, డీజీపీ, మున్సిపల్, కరెంట్, పంచాయతీ రాజ్, హైడ్రా, ఇరిగేషన్ అధికారులు కూడా పాల్గొనడం జరిగింది. 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని టెలి కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ గారితో పాటు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ గార్లు ఆదేశించారు.జిల్లాల్లో కలెక్టర్, ఎస్పీ, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు 24 గంటలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశాలు జారీచేశారు. అధికారులు ఎవరూ సెలవులు పెట్టొద్దని.. ఒకవేళ సెలవులు పెట్టిన వారుంటే వెంటనే రద్దు చేసుకొని వెంటనే పనుల్లో నిమగ్నం కావాలని జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ కలెక్టర్ ను అదేశించారు. అత్యవసర విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ను ఆదేశించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో...

## అంతటా అప్రమత్తంగా ఉండాలి




### డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి, సీ.ఎస్, వీ.సీ ద్వారా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో సమీక్ష

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఆదివారం డీ.జీ.పీ డాక్టర్ జితేందర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద ప్రభావిత పరిస్థితులను సమీక్షించారు.ఒక్కో జిల్లా వారీగా ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, చేపడుతున్న సహాయక చర్యల గురించి ఆరా తీశారు. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. అధికారులు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని, భారీ వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేంతవరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుంటే తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపిస్తామని పేర్కొన్నారు.







వివరాలు 2లో


## నాయకులతో వీడియో కాన్ఫరెన్స్

### నిర్వహించిన ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

- ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి.
- పట్టణం లో రోడ్ల పై నీళ్ళు నిలవకుండా చర్యలు తీసుకోవాలి.
- పాత గోడలు, ఇల్లు కూలిన దగ్గర ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.
- రెవెన్యూ మున్సిపల్ అధికారులతో నష్ట పరిహారం అందించేల చొరవ చూపాలి.
- రోడ్ల పై చెట్లు, రోడ్డు తెగిపోతే అధికారుల తెలియజేయాలి.



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నియోజక వర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా సహాయక చర్యల్లో ఉండాలని ఆదివారం రోజున నియోజక వర్గ నాయకులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు.. మండలాల వారీగా చెక్ డ్యామ్ లు చెరువు లు నిండాయా మత్తళ్లు దుంకుతున్నాయా.. కూరుస్తున్న వర్షాల పై నాయకులతో మాట్లాడి ఆరా తీశారు.. పట్టణ కౌన్సిలర్స్, మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులతో సమన్వయము చేస్తూ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ స్తంభాలతో పాటు పచ్చిగా ఉన్న గోడలకు దూరంగా ఉండాలన్నారు. శీతలావస్థలకు చేరిన ఇండ్లలో ఉండకూడదని సూచించారు. పాత ఇళ్లు గోడలు కూలిపోతే అధికారులకు తెలియజేయాలని ,అవసరం అయినా నష్ట పరిహారం వచ్చేలా చొరవ చూపాలని చెప్పారు.. అత్యవసరం తప్ప అనవసరంగా బయటికి రావద్దని అన్నారు. వివిధ గ్రామాల మధ్య ఉన్న వాగు పొంగి రహదారిపై నుంచి పారుతుండంగా, వాహనదారులు ప్రయాణించి ప్రమాదాల బారిన పడకుండా మండల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.భారీ వర్షాల ద్వారా ఏమైనా ప్రమాదాలు జరిగినట్లయితే తన ద్రుష్టి కి తీసుకరావాలాని చెప్పారు.. ఇప్పటికే నియోజకవర్గం లోని దాదాపు అన్ని చెరువు లు నిండి మత్తళ్లు దుంకుతున్నట్లు సమాచారం ఉందని చెప్పారు.


వివరాలు 2లో


## దంచి కొట్టిన వర్షం

### పొంగిపొర్లిన వాగులు జలమయమైన రోడ్లు
### అప్రమత్తమైన అధికారులు వరదల వద్దకు వెళ్ళద్దని హెచ్చరిక.

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ : అల్పపీడనం ప్రభావంతో వర్షాలు దంచి కొడుతున్నాయి అంచనాలకు మించి వర్షం కొరడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి కాజువేలపై నేరు ఉధృతంగా ప్రవహిస్తుంది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి ఎక్కడికక్కడ అధికారులు అప్రమత్తం ఐ ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు కాలనీలో నీరు చేరి ఇబ్బందులు తప్పడం లేదు మెదక్ జిల్లాలో ఆదివారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తుంది ఒక్కసారిగా వర్షం గాలి తో కూడి రావడంతో వరదలు అభివృద్ధి పెరిగిపోయింది మెదక్ పరిసర ప్రాంతంలోని పోచారం ప్రాజెక్టు ఎగువ భాగంలో భారీ వర్షం కురవడంతో గంటల వ్యవధిలోనే పోచారం ప్రాజెక్టు పొంగిపొర్లుతోంది


వివరాలు 2లో

# భారీ వర్షాల నేపథ్యంలో...

## అంతటా అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి**

ఎన్డీఆర్ఎఫ్ బృందాల వచ్చే వరకు వేచి చూడకుండా, పోలీసులు, ఫైర్ సిబ్బంది సేవలను వినియోగిస్తూ ప్రాణనష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 ప్లాటూన్ల పోలీస్ బలగాలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. చేపల వేటకు, ఈత సరదా కోసం చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్దకు ఎవరూ వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ సిబ్బందిచే నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేయాలన్నారు. ప్రస్తుత సమయంలో ఎవరు కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తించేలా చూడాలన్నారు. వర్ష ప్రభావిత జిల్లాలలో పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వే లపై నుండి నీరు ప్రవహిస్తున్న మార్గాల గుండా వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని సూచించారు. చెరువులు, కుంటలు, వాగులు తెగిపోకుండా ముందస్తు అప్రమత్తతో కూడిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ వరద పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేకంగా భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని, ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు.

## భారీ వర్షాలకు ఆస్తి ప్రాణ నష్టాలు జరగకుండా చూడాలి

వర్షాల వల్ల ఇబ్బందులు పడే ప్రజల కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.రెవిన్యూ,పోలీస్, మున్సిపల్,ఇరిగేషన్, వైద్యారోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి.శిథిలావస్థకు చేరిన ఇండ్లు కార్యాలయాలు ఖాళీ చేయాలి.అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆస్తి ప్రాణనష్టాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. గత రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న ఎడతెరిపియ్యని వర్షాల కారణంగా ప్రమాదాలు జరగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. చెరువులో గుంటల వద్ద అప్రమత్తం చేయాలన్నారు చెరువులు కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో ప్రమాద సూచికలు, ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైతే పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.భారీ వర్షాల కారణంగా ఇబ్బందులు పడే ప్రజల కోసం జిల్లా స్థాయిలో సంగారెడ్డి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లికంట్రోల్ రూమ్ నెంబర్ 08455 276155లి కు ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫోన్ కాల్ కు సత్వరమే అధికారులు స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో మున్సిపాలిటీలలో ఆయా శాఖల అధికారులు వారి పని చేస్తున్న స్థలాలలోని ఉండాలని విద్యుత్ రెవెన్యూ పోలీస్ మున్సిపల్ ఇరిగేషన్ వైద్య ఆరోగ్యశాఖ పంచాయతీరాజ్ శాఖల అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఆదేశించారు.వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడైనా ప్రజలు ఇబ్బందులు విధులు అయితే ఏ సమయంలోనైనా కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు.వర్షాల కారణంగా చెరువులు కుంటల్లో కి భారీ వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడైనా కట్టలు తెగే అవకాశం ఉంటే వెంటనే వాటిని నీటిపారుదలశాఖ అధికారులు స్పందించి అవసరమైన మరమత్తు చర్యలు చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి పరిధిలోని చెరువులు, కుంటలలో పరిస్థితిపై వెంటనే ఉన్నతాధికారులకు నివేదికల సమర్పించాలన్నారు. కర్ణాటక మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తున్నందున మంజీర తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లు కార్యాలయాలను వెంటనే ఖాళీ చేయించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రూపేష్ అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ రావు మాధురి నీటిపాటి శాఖ ఎస్ ఈ యేసయ్య మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాయకులతో వీడియో కాన్ఫరెన్స్

**మొదటి పేజీ తరువాయిద**

పట్టణం లో మున్సిపల్ చైర్మన్ బావిస్ కాన కెనాల్ లో పిచ్చి గడ్డి ఉంటే వేంటనే తొలగించేసి బ్రిడ్జ్ పైకి నీళ్లు రాకుండా చూడాలని సూచించారు,పట్టణం లో శివాజి నగర్, కోమటి చెరువు రోడ్డు, కొత్త బస్టాండ్ రోడ్డు మీద నీళ్లు నిల్వ కుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. రేపు కూడా వర్షాలు ఉన్నాయని రెవిన్యూ, మున్సిపల్, విద్యుత్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం అవుతు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సహాయ సహకారాలు అందించాలన్నారు.

# జిల్లాలో భారీ వర్షాలు



**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు అవుతుందని ప్రజలు ప్రయాణాలు మానుకోవాలని సూచించారు. పొంగే వాగులు, రహదారులు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. శిథిలావస్థలో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని ఆదేశించారు.జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నారని క్షేత్రస్థాయిలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.సంఘటనలు జరిగిన తర్వాత మేల్కొనకంటే ముందే ఆ సమస్యను గుర్తించినట్లయితే తద్వారా పరిష్కారం సులభతరం అవుతుందని చెప్పారు ధూప్ సింగ్ తండా వాగుల మధ్యలో ఉన్నదని అధిక వర్షపాతం నమోదు అయితే తాండా మొత్తం కట్ ఆఫ్ అయిపోతుందని లోతట్టు ప్రాంతాలను గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో 396 చెరువులు పూర్తిగా నీటితో నిండిపోయినవని ఏ సమయంలోనైనా బ్రీచ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఇరిగేషన్ అధికారులు జిల్లాలో చెరువులు మండలాల వారీగా లిస్ట్ తయారుచేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం అందజేయాలని అటువంటి లిస్టును మండలాల్లో ఎంపీడీవో ఎంఆర్ఓ లకు అందజేయడం జరుగుతుందని, తద్వారా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. స్ట్రీమ్స్ కెనాల్స్ , కాస్ వే, బ్రిడ్జెస్, రోడ్స్, కల్వర్ట్స్ ఓవర్ ఫ్లో అయితే రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్ సమన్వయంగా వ్యవహరించి ప్రజలను ఎవరిని అక్కడికి వెళ్లకుండా చ ం య ల ం తీనుకోవాలన్నారు. వర్షాలు కారణంగా పురాతన ఇండ్లు కూలిపోయే అవకాశం ఉన్న వాటిని ముందే గుర్తించి అక్కడ నివాసం ఉండే ప్రజలను అప్రమత్తం చేస్తూ దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ భవనాలలో పునరావాసం ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలన్నారు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ స్తంభాలను ఎవరూ తాగకుండా లూజ్ వైర్స్ ను, ఎలక్ట్రిసిటీ అధికారులు ముందే గుర్తించి ముందే టాంటాం చేయించి పగడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సరఫరా విషయంలో కలిసితం కాకుండా చూసుకోవాలని పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అధిక వర్షాలపై పాఠశాలలకు సెలవు ప్రకటించే విషయంలో విద్యాశాఖ అధికారితో సంప్రదించి చర్యలు తీసుకుంటామన్నారు.అత్యవసర సేవలకు ప్రజలకు కలెక్టరేట్ లో 24 గంటలు పనిచేయు విధంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 9391942254 కంట్రోల్ రూము నంబర్లుకు కాల్ చేయాలని తెలిపారు.ఈ టెలికాన్ఫరెన్స్లో అన్ని శాఖల జిల్లా అధికారులు మండల తాసిల్దార్లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని : ఎస్సై మహమ్మద్ గౌస్.

కొల్చారం మేజర్ న్యూస్. : మెదక్ జిల్లా కొల్చారం మండలాల్లో శనివారం నుంచి కురిసిన భారీ వర్షాల పట్ల జాగ్రత్తలు వహించాలని కొల్చారం మండలం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పశువుల కాపరులు రైతులు శిధిలావసకు చేరిన ఇళ్లల్లో ఉండకూడదని జాగ్రత్తలు పాటించాలని పొతంశెట్టిపల్లి జూలగుట్ల బ్రిడ్జి ప్రమాదకరంగా ఉందని ఈ బ్రిడ్జి నుంచి వెళ్లే గ్రామస్తులు జాగ్రత్తలు పాటించాలని చెప్పడం జరిగింది కొల్చారం మెయిన్ రోడ్డు లో 765%ణ%. ఆదివారం కురిసిన వర్షానికి చెట్లు విరిగిపోవడంతో వాహనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జెసిబి సహాయంతో చెట్లను తొలగించడం జరిగింది వర్షాలు కురుస్తున్న సందర్భంలో ఏడుపాయల బ్రిడ్జి దగ్గర నీటిని చూడ్డానికి వెళ్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ టైంలో చెరువులు కుంటలు దగ్గరికి పోవద్దని సూచనలు తెలియజేయడం జరిగింది ఈ వర్షానికి చెరువులు కుంటలు తూములు నిండిపోవడం జరిగింది కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ఈ వర్షం కురుస్తున్న సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని కొల్చారం పోలీస్ స్టేషన్ సిబ్బంది 24 గంటలు మీకందరికీ అందుబాటు ఉంటామని చెప్పడం జరిగింది





# దంచి కొట్టిన వర్షం



**పొంగిపొర్లిన వాగులు జలమయమైన రోడ్లు**
**అప్రమత్తమైన అధికారులు వరదల వద్దకు వెళ్ళద్దని హెచ్చరిక.**

**మొదటి పేజీ తరువాయి**

ప్రాజెక్టు అందాల నిరీక్షించేందుకు వెళ్లిన వీక్షకుల్లో కొందరు ప్రాజెక్టు పరిసరాల్లో వరదనీటిలో చెప్పుకున్నారు వారిని అధికారులు సురక్షితంగా బయటకు రప్పించారు మంజీరా పరివాహక ప్రాంతంలో భారీ వర్షం కురవడంతో మంజీరా నది పరవాళ్ళు తొక్కుతోంది ఘనాపురం ప్రాజెక్టు పొంగిపొర్లడంతో మంజీరా నీరు ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయంలో నుంచి ప్రవహిస్తుంది అప్రమత్తమైన అధికారులు పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాన్ని మూసివేసి రాజగోపురం వద్ద దుర్గ భవాని మాతకు పూజలు నిర్వహిస్తున్నారు ప్రధాన చెరువులన్నీ ఒకేసారి నిండి నీరు రావడంతో హల్ది వాగు మంజీరా నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి మెదక్ పట్టణంలో ముందస్తు చర్యలు చేపట్టినప్పటికీ తారకరామ నగర్ బాలుర జూనియర్ కళాశాల వద్ద నీళ్లు నిలిచిపోయాయి తారకరామ నగర్ కాలనీలో మీరు ఇలలోకి వచ్చే అవకాశం ఉండడంతో మున్సిపల్ అధికారులు అప్రమత్తమై మాన్ హోల్లను మురికి కాలువల వద్ద పేరుకుపోయిన చరిత్ర తొలగించడంతో ప్రమాదం తప్పింది బాలు ర జూనియర్ కళాశాల వద్ద ప్రధాన రహదారిపై మురికి కాలోపు అడ్డంగా చెత్త పేరుకుపోవడంతో ప్రధాన రహదారిపై నీళ్లు నిలిచిపోయాయి అప్రమత్తమైన అధికారులు వెంటనే వెళ్లి వాటిని తొలగించడంతో రాకపోకలకు అంతరాయం తప్పింది పట్టణంలోని పతే నగర్ వీధిలోగల హనుమాన్ టెంపుల్ వద్ద నుండి ప్రధాన తపాలా కార్యాలయం వెళ్లే దారిలో రోడ్డు నీటిలో మునిగిపోయింది రోడ్డుపై నుండి నీళ్లు ప్రవహిస్తునడంతో పోలీసులు ఆ దారిన వెళ్లకుండా ప్యారికేట్లను అడ్డుపెట్టి ప్రయాణికులను దారి మళ్ళించారు ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ స్పందించారు మండలాల వారిగా ఎక్కడికక్కడ హెల్ప్ సెంటర్ డెస్కును ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు వర్షం ఉదయం నుండి కొనసాగుతూనే ఉంది యువకులు సెల్ఫీల కోసం రైల్స్ కోసం ప్రవాహాల వద్దకు వెళ్లి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు అధికారుల సూచనలను ఉల్లంఘించి వ్యవహరిస్తే కఠిన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు లోతట్టు ప్రాంతాల వద్ద పోలీసు బలగాలను ఆయన మొహరించారు వర్షం ఆదివారం రాత్రి అంతా ఇలాగే కొనసాగితే మరింత వరద ఉధృతులు పెరిగే అవకాశం ఉంటుంది.

## కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో కాశిబుగ్గ రావడంతో భక్తుల ప్రత్యేక పూజలు భజనలు

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో గర్భగుడిలో కాశీ బుగ్గ నీరు రావడంతో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కాశీ నుండి నేరుగా కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి గర్భాలయంలోకి ప్రత్యేకంగా నీరు రావడానిని కాశీబుగ్గ అని ఇక్కడి ప్రాంత భక్తుల నమ్మకం గా పేర్కొంటున్నారు.. . ఆదివారం ఉదయం కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి గర్భాలయంలో కాశిబుగ్గ రావడంతో పలు పాత్రలో నీరు నిండడంతో భక్తులకు తీర్థంగా ఇచ్చినట్లు ఆలయ పూజారి సంగప్ప తెలిపారు.. దాదాపు గత పది సంవత్సరాల క్రితం కాశిబుగ్గ వచ్చిందని ఈ సంవత్సరం శ్రావణమాసంలో కాశీబుగ్గ వచ్చిందని పూజారులు పేర్కొన్నారు.. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని



ప్రత్యేక పూజలు చేయడంతో పాటు కీర్తనలు భజనలు చేస్తున్నారు. ఆలయంలో భక్తులందరికీ కల్హేర్ మండలానికి చెందిన గుర్రపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గ్రూపు మద్యందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమ%శీ% నిర్వహించారు. 01/09, 4:46 కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి గర్భాలయంలో కాశిబుగ్గ నీరు.

## భారీ వర్షానికి పాక్షికంగా కూలిన 5 ఇండ్లు

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం భారీ వర్షం వల్ల రెండు రోజుల నుంచి భారీగా వర్షాలు రావడంతోనే మండలంలోని 5 ఇండ్లు కూలినట్లు పాక్షికంగా తూప్రాన్ మండలంలోని గుండె పల్లి లో 1ఇల్లు, దాతరపల్లిలో 1ఇల్లు, ఇస్లాంపూర్ లో 1 ఇల్లు, ఘనాపూర్ లో ఒక ఇల్లు, ఆబోతు పల్లిలో 1 ఇల్లు తూప్రాన్ లో ఒక ఇల్లు మండలంలోని ఐదేళ్లు పాక్షికంగా కూలినట్లు తూప్రాన్ ఎమ్మార్వో విజయలక్ష్మి తెలిపారు, తూప్రాన్ లో దంచి కొట్టిన వాన తూప్రాన్ మండలంలోని వర్షపాతం మండలంలోని గత రెండు రోజుల నుంచి ఎడతెరిపిలేని వర్షాలు కురవడం వల్ల 52,3 మిల్లీమీటర్లు నమోదు అయినట్లు ఆమె తెలిపారు.

## జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన సిపి అనురాధ

- ప్రాణ నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- జిల్లా వ్యాప్తంగా ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు.
- పోలిస్ అధికారుల సూచనలు వాహనదారులు పాటించాలి.
- పొంగి పొర్లుతున్న వాగులను దాటే సాహసం చేయరాదు.





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా పోలిస్ యంత్రాంగాన్ని సిపి అనురాధ అప్రమత్తం చేశారు. మందపల్లి గ్రామంలో ఉన్న వాగు రోడ్డుపై నుండి ఉదృతంగా ప్రవహిస్తున్న వాగును, చిన్న కోడూర్ పోలిస్ స్టేషన్ పరిధిలోని రాముని పట్ల, గోనేపల్లి గ్రామాల మధ్య ఉదృతంగా ప్రవహిస్తున్న వాగును, సికింద్లాపూర్,మల్లాపూర్ గ్రామాల మధ్య ఉదృతంగా ప్రవహిస్తున్న వాగును సిపి అనురాధ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోనెపల్లి ప్రజలు ఇబ్రహీం నగర్ మీదుగా వెళ్లాలని సూచించారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులకు ఇరువైపులా భారీకేట్లు పెట్టించి వాహన దారులకు తగు సూచనలు చేశారు. పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. మందపల్లి వెళ్లే గ్రామ ప్రజలు కూడా వాగు ఉధృతిని గమనిస్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో చాలా ప్రదేశంలో వాగులు, వంకలు, చెరువులు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్న%శీ%దున ప్రజలు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు చాలా ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండి ఇరువైపులా రోడ్డు బ్లాక్ చేయడం జరిగిందన్నారు. ప్రజలు వాహనదారులు పోలీస్ అధికారుల సిబ్బంది సూచనలు పాటించి వాగులు వంకలు రోడ్లు దాటే ప్రయత్నం చేయవద్దని అన్నారు.

# సీపీఎం పార్టీ 15వ జిల్లా మహా సభ

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేశం




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ లోని శివ శివాని ఫంక్షన్ హాల్ లో 15వ మహాసభల ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేష్ మాట్లాడుతూ సీపీఎం జిల్లా మహాసభలని నవంబర్ 2,3 తేదీ లలో తూప్రాన్ లో నిర్వహించడం జరుగుతున్నాయి అన్ని ఈ మహాసభలు ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహా సభలో మెదక్ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద చర్చ జరగబోతుందని ఆయన అన్నారు. బిజెపి నిర్వహిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత స్థాయిలో సిపిఎం పార్టీ పోరాటాల నిర్వహిస్తుందని అదేవిధంగా మెదక్ జిల్లాలో కూడా భూ సమస్యల పరిష్కారానికి, పారిశ్రామిక కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, అదేవిధంగా ఇతర సౌకర్యాలు కల్పించాలని అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఈ జిల్లాలో సిపిఎం పార్టీకి ఉన్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా కరోనా మామారి విజృంభిస్తున్న సమయంలో మెదక్ జిల్లా కార్యాలయం కేవల్ కిషన్ భవనంలో కారో0టెన్ కేంద్రం పెట్టి ప్రజలకు కార్మికులకు సేవ చేసినటువంటి పరిస్థితి ఉన్నదని ఆయన అన్నారు. సీపీఎం పార్టీ కేవలం ఒక్క పోరాటాల పార్టీ మాత్రమే కాదు .ప్రజా సేవ ప్రజల కోసం పనిచేసినటువంటి పార్టీ గా సీపీఎం ఉన్నది. ఈ సీపీఎం పార్టీ జిల్లా మహాసభల జయప్రదానికి పెద్ద ఎత్తున ప్రజలు సహకరించాలని ముఖ్యంగా తూప్రాన్ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు, కార్మికులు, శ్రేయోభిలాషులు అందరూ సహకరించి సిపిఎం పార్టీ 15వ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. మహేందర్ రెడ్డి, కే, మల్లేష్ సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కడారి నాగరాజ్,సంతోష్ సీపీఎం నాయకులు రమేష్ ,బలమని,అజయ్,రమావ, యాదగిరి, సిదవ, బిక్సపతి, నర్సింలు. తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి

### ఎడతెరిపి లేని వర్షాల కారణంగా తగు సూచనలు సలహాలు చేసిన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అత్యఅవసరమైతేనే తప్ప బయటకు వెళ్లకూడదని కోరిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి తడిసిన కరెంటు స్థంబాలకు దూరంగా ఉండాలని,చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్త వహించాలని,తమ ఇళ్లను,



పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దీనిద్వారా దోమల బెడద ఉండదని పంట పొలాల్లో రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా మన గ్రామంలో గాని పట్టణంలో గాని తెరిచి ఉన్న డ్రైనేజీ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని కోరారు. అధికారులు,కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.

## నేటి ప్రజా వాణి రద్దు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నేడు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల వలన రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయానికి ఈ రోజు రావద్దని ప్రకటనలో ఆయన తెలిపారు.

## భారీ వర్షాలకు నిండుకుండల మారుతున్న చెరువులు

- అలుగు పారిన జిన్నారం వావిలాల చెరువులు
- చెరువులను పరిశీలించిన తాసిల్దార్ బిక్షపతి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు నీటి కలను సంతరించుకున్నాయి.మండల కేంద్రంలోని అక్కమ్మ చెరువు భారీ వర్షాలకు మత్తడి దూకింది. అదేవిధంగా వావిలాల చెరువు భారీ వర్షాలకు నిండుకుండలా మారి మత్తడి దూకింది. మత్తడి దూకిన విషయం తెలుసుకున్న తాసిల్దార్ బిక్షపతి చెరువును పరిశీలించారు. అదేవిధంగా ఊట్ల గ్రామంలో భారీగా నిండుకున్న చెరువుకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా భారీ వర్షాలు నేపథ్యంలో మండల ప్రజలంతా అప్రమత్తంగా




ఉండాలని అధికారులు సూచించారు.

# పెద్ద శంకరంపేటలో 10.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఎస్ఐ శంకర్

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలో శనివారం నుండి ఆదివారం వరకు 10.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని పేట తాసిల్దార్ కార్యాలయ అధికారులు తెలిపారు.. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కుంటలు చెరువులలోకి వర్షపు నీరు చేరింది. పెద్ద శంకరంపేటలో పలు విధులలో మురికి కాలువలు పొంగిపొర్లడంతో అంతర్గత రహదారులపై మురికినీరు ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. పలువురి గృహాలలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.. ఆదివారం పేట తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఆర్ ఐ శరణప్ప.. ఏ ఎస్ఐ సునీత లు బుజరాన్ పల్లి చెరువు.. టెన్కటి మత్తడిలను పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని..



శిథిలావస్థకు చేరుకున్న గృహాలలో ఎవరు నివసించకూడదని తాసిల్దార్ గ్రేసీ బాయ్ పేట ఎస్ఐ శంకర్ లు పేర్కొన్నారు. పెద్ద శంకరంపేటలోని పలు అంతర్గత రహదారులు భారీ వర్షం కొరియడంతో చిత్తడి చిత్తడిగా మారడంతో ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు..

# పేట శిశు మందిర్‌లో సామూహిక అగ్నిహోత్రం

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఆదివారం ఉదయం విశ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక అగ్నిహోత్రం హోమం నిర్వహించారు.. ఈ సందర్భంగా విశ్వ ఫౌండేషన్ బాధ్యులు మాట్లాడుతూ పర్యావరణానికి పరిరక్షించడానికి అగ్నిహోత్రం హోమాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు.. భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ గృహాల్లో సూర్యోదయం సూర్యాస్తమయం సమయంలో అగ్నిహోత్రం చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని వివరించారు.. విశ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం అన్ని గ్రామాల్లో అగ్నిహోత్రం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్..



గ్రామ పెద్దలు ఆర్ఎస్ఎస్ బాధ్యులు జహింద్ రెడ్డి సీతారామారావు. వీరప్ప సతీష్ గౌడ్ మల్లేశం.. గాండ్ల సంగమేశ్వర్ .. సర్వేశ్వర్.. చంద్రశేఖర్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా ఎంటర్ ప్రినూర్యర్షిప్ సంఘం హెల్ప్ డెస్క్ ప్రారంభం

## మహిళా సాధికారతే లక్ష్యం

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో బౌద్ధ మార్గ్ ఆధ్వర్యంలో మహిళా సాధికారతకు చేయూతనందిస్తూ ఏర్పాటుచేసిన మహిళ ఎంటర్ ప్రిన్యూర్ షిప్ సంఘం హెల్ప్ డెస్క్ ను బౌద్ధ మార్గ్ ప్రతినిధులు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల మహిళలకు స్వయం ఉపాధితో పాటు ప్రయోజనాలను అందించేందుకు ఈ హెల్ప్ డెస్క్ ఎంతగానో ప్రయోజనకారిగా పని చేస్తుందన్నారు. సంఘంలో చేరడానికి మహిళలకు ఉచిత సభ్యత్వం అందిస్తామన్నారు. రోజువారి అవసరమైన వస్తువులను 5 నుంచి 50 శాతం ఎమ్మార్పీ ధరల కన్నా తక్కువకే అందిస్తామన్నారు. తక్కువ మధ్య ఆదాయం కలిగిన సభ్యులకు ఈఎంఐ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సంఘంలోని సభ్యులకు 2 లక్షల వరకు ఆకస్మిక భీమా



సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సంఘం ద్వారా అందిస్తున్న ప్రయోజనాలపై మరిన్ని వివరాలు స్థానిక కమ్యూనిటీ మిత్ర ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో సంఘం విజిటర్లు సురేష్, తేజేశ్వరరావు, అడ్వైజర్లు బాకీ బీన్ రెడ్డి, కమ్యూనిటీ మిత్ర వైష్ణవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో వరద ఉధృత్తితో రాకపోకలు నిలిపివేత

## ముందస్తు చర్యలో భాగంగా తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఎస్ఐ శివానందం హల్దీ వాగు పొంగిపోరడంతో సెల్ఫీ ఫోటోలు దిగకూడదని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం కిష్టాపూర్ సమీపంలో హల్దీ వాగు పొంగి పోతుండడంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు తూప్రాన్ నుంచి కిష్టాపూర్ వైపు రాకపోకలు అధికారులు నిలిపివేశారు అలాగే కిష్టాపూర్ యావపూర్ రాకపోకలు నిలిపివేశారు అలాగే గుండ్రెడ్డిపల్లి వైపు నుంచి తూప్రాన్ కు రాకపోకలు నిలిపివేయడంతో గ్రామస్తులు దూర





ప్రాంతాల నుండి తూప్రాన్ కు రావడం జరిగింది, తూప్రాన్ పెద్ద చెరువులకు గద్దర్ ఎత్తిపోతల పథకం వల్ల తూప్రాన్ పెద్ద చెరువులోకి మోటార్ల ద్వారా నీటిని పుదుచ్చేరిలోకి మళ్లిస్తున్నారు, గద్దర్ ప్రత్యేక చెరువుతో చేయడంతోనే లిఫ్ట్ ఇరిగేషన్ కు గద్దర్ పేరును నామకరణం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ తెలిపారు, అలాగే గ్రామస్తులు గద్దర్ పేరును

# భవనంలో నివసించే వారిని సురక్షిత సూర్యదేవర ఫంక్షన్ హాల్‌కు తరలింపు


## అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మల్లన్న బస్తిలో నాలుగు అంతస్తుల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై ఫిర్యాదులు అందుకున్న రెవెన్యూ మున్సిపల్ అధికారులు భవనాన్ని పరిశీలించి అందులో నివసిస్తున్న 60 మంది సభ్యులను స్థానిక సూర్యదేవర ఫంక్షన్ హాల్ సురక్షితంగా తరలించారు.తాసిల్దార్ బిక్షపతి ఆధ్వర్యంలో బాధితులను ఫంక్షన్ హాల్ కు తరలించి సహాయక చర్యలు చేపట్టారు.రెండు రోజులపాటు ఆశ్రయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.వర్షాల నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.చైర్పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, కమిషనర్ మంగతాయారు బాధితులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ, మున్సిపల్ అధికారులు సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# నేడు పాఠశాలకు సెలవు

## కలెక్టరు ఎం.మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఐటిఐలు, రెసిడెన్సియల్ విద్యా సంస్థలకు నేడు సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఆదివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఐటిఐ కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు ఈ ఆదేశాలను అమలు చేయాలని ఆయన తెలిపారు.


# వార్డులలో వరద నీరు తొలగింపు చర్యలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో జోరు వర్షాల కారణంగా 22వ వార్డు లో వరద నీరు రోడ్లపై నిలిచి ఇండ్లలోకి చేరడంతో స్థానికులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు.వెంటనే ఫిర్యాదు అందుకున్న మాన్సూన్ టీం సభ్యులు డ్రైనేజీ వాటర్ మళ్లింపు చర్యలను తీసుకొని సమస్యను పరిష్కరించారు.అనంతరం 11వ వార్డు బీరప్ప బస్తీలో వరద నీరు నాలల ద్వారా సాఫీగా వెళ్లిపోయేలా చర్యలు చేపట్టారు.కంట్రోల్ రూమ్ అందిన ఫిర్యాదులపై సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మాన్ సూన్ టీ తక్షణ చర్యలను తీసుకున్నారు.

## బక్కచిక్కిపోయిన మొఘల్ నాలా పరివాహక ప్రాంతం విస్తరణకై హైడ్రా అధికారులు చొరవ తీసుకోవాలి

### రావుల మాణిక్ ప్రభు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ రింగ్‌రోడ్డులోగల మొఘల్ నాలా బక్కచిక్కిపోవడంతో ప్రతిసారి భారీ వర్షాలు కురిసినప్పుడు,వర్షపునీటి, మురికినీరు గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ యార్డులోకి ప్రవహించి,నిలిచిపోవడంతో మార్కెట్‌లో కూరగాయల వ్యాపారాల లావాదేవీలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్‌లో నాలాలు,చెరువు స్థలాల కబ్జాలమీద ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా అధికారులు మొఘల్ కా నాలా పరివాహక ప్రాంతాలపైన తగిన దృష్టిని కేంద్రీకరించాలని గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ కమీషన్ ఏజంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాణిక్ ప్రభు హైడ్రా అధికారులను కోరారు. ఆదివారం ఆయన ప్రత్యేకంగా "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ గతంలో మెహిదీపట్నం,భోజగుట్ట, మందులగూడ,నవోదయకాలనీల్లో కురిసిన వర్షపు నీరు,రోడ్లగుండా ప్రవహిస్తూ, మొఘల్ కా నాలాలోకి కలిసేదని,ఈ నాలా నీరు గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్‌నుంచి హీరానగర్,కనకదుర్గా కాలనీగుండా కార్వాన్ రింగ్‌రోడ్డు మొఘల్ కా నాలాగుండా మొఘల్‌నగర్‌నుంచి ప్రవహిస్తూ మూసినదిలో కలిసేదని ఆయన గుర్తు చేశారు. ఏప్పుడైతే మొఘల్ కా నాలా ప్రవహించే మార్గాల్లో ఇళ్ళు,అపార్టుమెంట్లు,భారీ భవనాల నిర్మాణాలు చేపట్టారో, రాను రాను మొఘల్ కా నాలా విస్తీర్ణంకూడ బక్కచిక్కిపోయిందని, దీంతో ఏమాత్రం భారీగా వర్షం కురిస్తేచాలు,ఒక్కసారిగా ఈ వర్షపునీటితోపాటు మురికినీరుసైతంకల్సి లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారి ఇళ్ళలోకి వరద నీరు చేరడం,మార్కెట్ యార్డులోకికూడ చేరడంతో వ్యాపార లావాదేవీలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వర్షపునీరు వెళ్ళె మార్గంలోనే,మార్కెట్ యార్డు ప్రహారీ గోడలు నిర్మించడంవల్లకూడ వరదనీరు మార్కెట్‌లోకి చేరుతున్నాయని ఆయన చెప్పారు. హైడ్రా అధికారులు,బక్కచిక్కిపోయి,మాయమైన మొఘల్ కా నాలాను వెలికితీసి,వరదనీటి సమస్యలనుంచి స్థానిక ప్రజలను కాపాడాలని ఆయన హైడ్రా అధికారులను కోరారు.

## ఆర్టిఫిషియల్ పాండ్స్‌లో మట్టి గణపతులను ఒక వైపు, కలర్ గణపతులను మరొక వైపు నిమజ్జనం చేయిద్దాం

- కరిగిన బంక మట్టిని తిరిగి కళాకారులకు అందజేద్దాం - మట్టి కొరతను తీర్చుకుందాం
- అభిప్రాయం వ్యక్తం చేసిన పర్యావరణ ప్రేమికుడు భావన శ్రీనివాస్
- మేయర్ విజయలక్ష్మి, కమీషనర్ ఆమ్రాపాలికి మట్టి గణపతుల అందజేత





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగణేష్ నిమజ్జనం కొరకు జిహెచ్‌ఎమ్‌సి ఏర్పాటు చేయబోయే ఆర్టిఫిషియల్ పాండ్స్‌లో మట్టి గణపతులను ఒక వైపు, క లర్ గణపతులను మరొక వైపు నిమజ్జనం చేయించాలని, అలా వేరుగా చేయించగా కరిగిన బంక మట్టిని విగ్రహాలు చేసేందుకు జిఎమ్‌ఎమ్‌సి తిరిగి కుమ్మరి కళాకారులకు అందించాలని, అలా చేయడం వలన రాబోయే సంవత్సరాలలో బంక మట్టి కొరతను, చెరువుల అధిక లోతు, చెరువులు పనికి రాకుండా పూడిపోయే సమస్యల నుండి బయట పడవచ్చని జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు, పర్యావరణ ప్రేమికుడు భావన శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన జిహెచ్‌ఎమ్‌సి మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమీషనర్ ఆమ్రాపాలి, ఎలిక్ట్రిసిటి అండ్ లీగల్ అడిషనల్ కమీషనర్ సత్యనారాయణలను కలిసి తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తు వారికి పర్యావరణ మట్టి గణపతి విగ్రహాలను అందజేసి గౌరవించారు. తన సూచనలకు వారు సానుకూలంగా స్పందించారని భావన శ్రీనివాస్ తెలిపారు. ఏటా మట్టి గణపతులకు గణనీయంగా పెరుగుతున్న ఆదరణ దృష్ట్యా భవిష్యత్‌లో ఎదుర్కొన బోయే పెద్ద సమస్యను ముందుగా గుర్తించి ఈ సూచనలను చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.

## ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, సామ రంగారెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసిన క్రాంతి హిల్స్ కాలనీ నూతన కమిటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం క్రాంతి హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటి సభ్యులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, వనస్థలిపురం కార్పోరేటర్ ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువెళ్లి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కాలనీ నూతన అధ్యక్షులు బద్దం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సత్యనారాయణరెడ్డి, కోశాధికారి వి. మనోహర్, ఉపాధ్యక్షులు యం. వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జాయింట్ సెక్రటరీలు ముస్తాఫ్ అలీ, బి. గాలయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిహెచ్ ధనుంజయలను శాలువాలతో సత్కరించి కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందించారు.

## మహిళలపై హింసకు వ్యతిరేకంగా పోరు : పీఓడబ్ల్యూ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః మహిళాభ్యుదయ ఉద్యమాల్లో పురుషులనూ భాగస్వామ్యులను చేయాలని ప్రొ.శాంతాసిన్హా(పీఓడబ్ల్యూ ఆహ్వానసంఘం అధ్యక్షురాలు)పేర్కొన్నారు.మహిళపై సాగుతున్న హింసకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ,హక్కులు సాధనకు ముందుకు రావాలని మహిళలకు ఈ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. ప్రగతిశీల మహిళాసంఘః రాష్ట్రమహాసభలు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగాయి.రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ ఈ కార్యక్రమాన్ని జెండా ఆవిష్కరించి ప్రారంభించారు.అందె మంగ,ప్రొ.రమా మేల్కోటే, ప్రొ.మేరీజాన్,అనసూయ,డా.సరిత, ,సీత,జానకి, ,గీత, ,జాతీయ కార్యదర్శి వి.సంధ్య, ,పూనమ్, లక్ష్మీకావేరి,పుష్పలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'ఏవీఎన్‌రాజు సేవలు గొప్పవి'



తెలంగాణ పౌర గ్రంథాలయ సంచాలకులు ఏవీఎన్ రాజు సేవలు గొప్పవని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నేతలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.సంచాలకులు పదవీవిరమణ సందర్భంగా ఏవీఎన్‌రాజును కల్సి శుభాకాంక్షలు తెలిపారు. ఏవీఎన్ అందించిన సేవలను కీర్తించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్ , విపిన్ .తదితరులు పాల్గొన్నారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## అత్యవసర సేవల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు ఇవే

### ప్రజలకు అత్యవసర సేవలో అధికారులు అందుబాటులో..

నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణలో భారీ వర్షాలకు కారణంగా నిజాంపేట మున్సిపల్ కమిషనర్ ఆదివారం కీలక ఆదేశాలను జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలకు అత్యవసర సేవలను అందించేందుకు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. వాతావరణ శాఖ రానున్న రెండు రోజుల్లో భారీ వర్ష సూచన ప్రకటించిన నేపథ్యంలో పురపాలక సంఘం ప్రణాళికబద్ధంగా పూర్తిగా సమాయత్తమైందని నిజాంపేట మున్సిపల్ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇందులో భాగంగా విలీన గ్రామాల యుక్తంగా సిబ్బంది షిఫ్టులవారీగా కేటాయించడమే కాక ఆ గ్రూపులకు అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగింది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు నోడల్ ఆఫీసర్ గా సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ – 9849902183, నిజాంపేట్ అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్స్ గా డే. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.దసయ్య – 9848920301, డే. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వసంత – 8309458092, ప్రగతి నగర్, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ గా అసిస్టెంట్ ఇంజనీర్ జీ.ఎం.లక్ష్మినారాయణ – 9573934525, బాచుపల్లి అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ గా అసిస్టెంట్ ఇంజనీర్ పి.ప్రవీణ్ కుమారి – 9491388409లను నియమించారు. మున్సిపల్ కార్యాలయములో 24 గంటలు 3 షిఫ్టుల వారిగా సిబ్బందిని కేటాయించి టోల్ ఫ్రీ నంబర్. 18005997873, ల్యాండ్ లైన్ నెంబర్ 040–29569700 ద్వార ఫిర్యాదులు, ఆర్జీలు స్వీకరించి వెంటనే ఆ సమస్యలను పరిష్కరించేందుకు సమగ్ర చర్యలు చేపట్టబడుచున్నవని తెలిపారు. ముఖ్యంగా అపార్ట్మెంట్లలోని సెల్లార్ ను నివాసయోగ్యముగానైన, ఇతర వాణిజ్యపరమైన అవసరాలకు వినియోగించుట పూర్తిగా నిషిద్ధమని తెలిపారు. అధికారులు తెలిపిన నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడితే సదరు యజములపై చర్యలు తిసుకునటమే గాక క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పైన తెలుపబడిన ఫోన్ నెంబర్ల ద్వార ఫిర్యాదులు అందజేయువచ్చని ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలియజేశారు.

## మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీతో వైద్యం పరీక్షలు : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మారుతున్న జీవనశైలితో పాటు కొత్త కొత్త ఆరోగ్య సమస్యలు పుట్టుకొస్తున్నాయని, మనిషిని బట్టి చికిత్స మారుతుందని, వైద్య సేవలు రంగంలో ఇప్పుడు రోగ నిర్ధారణ పరీక్షలదే కీలక పాత్ర అయ్యిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీతో వైద్యం పరీక్షలు జరుగుతున్నాయని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజీవ్ గృహకల్పలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఎల్ డయాగ్నస్టిక్స్ సెంటర్ ను నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాజీ నాయక్, నాయకులు కుమార్ రెడ్డి, దశరథ్, ఎస్ ఎల్ డయాగ్నస్టిక్స్ సెంటర్ యజమానులు నిజాముద్దీన్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




ఆర్ట్ షోః ఆర్ట్ మాగ్నమ్ ఆధ్వర్యంలో 'పాజ్ రిఫ్లెక్స్ ఆర్ట్‌షో' ఆర్ట్ గ్యాలరీలో ప్రారంభమైంది. ఆర్ట్ షోను డా.నీలిమ కోట(టీపీసీసీ, ప్రధానకార్యదర్శి) లాంఛనంగా ప్రారంభించారు. ఈనెల 8వరకు ఈ ప్రదర్శన కావూరి హిల్స్‌లో ఉంటుంది. 4గురు చిత్రకారుల ప్రదర్శనలు ఈ షోలో ఉన్నాయి.ఆర్టిస్టు గీతాభాస్కర్,అన్నపూర్ణ,ధ్రువ్‌పటేల్, రఘు, ముఖ్తార్ అహ్మద్ పాల్గొన్నారు.
**–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# భారీ వర్షాల మధ్య భవన నిర్మాణ కార్మికులను రక్షించడానికి నారెడ్కో



హైదరాబాద్ మేజర్ న్యూస్ : కొనసాగుతున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం దాన కిషోర్, మరియు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ నుండి. ఎస్ . దేవేందర్ రెడ్డి తెలంగాణకు అత్యవసరంగా సలహా ఇచ్చారు. నిర్మాణ కార్మికుల భద్రతను నిర్ధారించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సభ్యులందరి బిల్డర్లు మరియు డెవలపర్లకు పిలుపునిచ్చింది. సంభావ్య వరదలు మరియు నీట మునిగిపోకుండా ఉండటానికి ప్రస్తుతం సెల్లార్లు లేదా లోతట్టు ప్రాంతాలలో ఉన్న లేబర్ క్యాంపులను సురక్షిత ప్రదేశాలకు మార్చవలసిన అవసరాన్ని సంస్థ నొక్కి చెప్పింది. భారీ వర్షాలు గోడ కూలిపోవడం, నేల కోత మరియు కొండచరియలు విరిగిపడడం వంటి నిర్మాణాత్మక ప్రమాదాల సంభావ్యతను పెంచాయి. ముందుజాగ్రత్తగా, కార్మికులను ప్రహరీ గోడలు మరియు తవ్విన ప్రాంతాల అంచుల నుండి దూరంగా తరలించాలి. అదనంగా, ఈ అంతరాయం సమయంలో కార్మికులకు తగిన ఆశ్రయం మరియు ఆహారం వంటి అవసరమైన సామాగ్రి అందించబడేలా బిల్డర్ల అవసరాన్ని తెలంగాణ నొక్కి చెప్పింది. నిర్మాణ కార్మికుల భద్రత చాలా ముఖ్యమైనది, మరియు ఏదైనా సంఘటనలు లేదా గాయాలు సంభవించినట్లయితే, బాధ్యతాయుతమైన విభాగాలు కఠిన చర్యలు తీసుకోవడంతో తీవ్రంగా పరిగణించబడతాయి. తెలంగాణ అన్ని నిర్మాణ స్థలాల నుండి సీనియర్ టీమ్ సభ్యులను కూడా అన్ని సైట్లు సురక్షితంగా ఉన్నాయని నిర్ధారించడానికి ఈ నివారణ చర్యలను వెంటనే సమీక్షించి, అమలు చేయాలని కోరుతోంది. తెలంగాణా ప్రెసిడెంట్ విజయ సాయి మేకా ఈ చర్యల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు, మా కార్మికుల భద్రత మా మొదటి ప్రాధాన్యత. ఈ మార్గదర్శకాలను పాటించాలని మరియు ఏదైనా సంభావ్య ప్రమాదాలను నివారించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని మేము గట్టిగా ప్రోత్సహిస్తున్నాము. లేదా ఈ సవాలు వాతావరణంలో సంఘటనలు. తదుపరి సహాయం కోసం లేదా అత్యవసర సమస్యలను నివేదించడానికి, సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ లేదా వారి సంబంధిత జోనల్ కమిషనర్లను సంప్రదించాలని సూచించారు.

# అక్రమ వసూళ్ళకు ఆల్పడుతున్న బిగ్ టివి రిపోర్టర్ ఫయాజ్ అరెస్ట్

▸▸ రిపోర్టర్ ముసుగులో మామూలు వసూళ్లునెలకు 5 లక్షలు కావాలని డిమాండ్ ▸▸ పేరుకు రిపోర్టర్ చేసేది మామూళ్ల వసూలు

▸▸ బాధితుల ఫిర్యాదుతో బిగ్ టివి రిపోర్టర్, అతని అనుచరుల అరెస్ట్ – రిమాండ్‌కు తరలింపు



కొత్తూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): రిపోర్టర్ ముసుగులో అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి కటకటాల్లోకి పంపిన ఘటన కొత్తూర్ మండలంలో చోటుచేసుకుంది. కొత్తూర్ సి.ఐ నర్సింహ్మరావు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన బిగ్ టివి రిపోర్టర్ ఎం.డి ఫయాజ్ అలియాస్ ఫయాజ్ మునవర్ (30) అనే నిందితుడు గతంలో తొలివెలుగు, 4 టివి , రాజ్‌టివి రిపోర్టర్‌గా పనిచేస్తూ జె.పి దర్గాలోని కాంట్రాక్టర్లు, సబ్‌కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు, స్కూళ్ళ యాజమాన్యంతో పాటు పలువురు కంపెనీల యజమానులను బెదిరింపులకు గురిచేస్తూ నెలవారి మామూళ్ళ వసూలు చేసేవాడని తెలిపారు. బాధితుల ద్వారా విషయం తెలుసుకున్న ఆయా ఛానెళ్ళ యాజమాన్యం ఫయాజ్‌ను విధుల్లోనుండి తొలగించడంతో అతనే స్వతహాగా ఓ యూటూబ్ ఛానెల్ పెట్టి ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన మీర్జా షౌకత్, సదాక్ అలియాస్ మహ్మద్ సాదిక్, ఎం.డి అర్షద్, ఎం.డి జమీల్‌అన్సారి మరికొందరితో కలిసి వర్గం ఏర్పాటుచేసుకొని ప్రజలు, వ్యాపారస్తులు, కాంట్రాక్టర్‌లు, సబ్‌కాంట్రాక్టర్‌లు, స్కూళ్ళ యాజమాన్యాల నుండి యధావిధిగా నెలవారి మామూళ్ళ వసూళ్ళకు పాల్పడేవాడని సి.ఐ వివరించారు. కాగా ఇటీవల బిగ్ టివి రిపోర్టర్‌గా చేరిన ఫయాజ్ తన పద్ధతి మార్చుకోకుండ యాధావిధిగా అక్రమవసూళ్ళకు పాల్పడేవాడని, జె.పి దర్గా సబ్ కాంట్రాక్టర్‌లు అయిన హబీబ్, సయ్యద్ రఫీక్, నవాజ్, సయ్యద్ మహమూద్, సయ్యద్ అమ్జద్, అమ్జద్‌ల వద్ద 10వేలు, 20వేల రూపాయల వరకు అక్రమ వసూళ్ళు చేసినట్లు సి.ఐ తెలిపారు. అంతేగాకుండ ఏకమొత్తంలో 5 లక్షల రూపాయలు ఫయాజ్ అతని అనుచరులు డిమాండ్ చేయగా సబ్ కాంట్రాక్టర్లు ఒప్పుకోకపోవడంతో ఆగస్టు 30న వారిపై ఫయాజ్ , అతని అనుచరులు కట్టెలు, చెక్కలు, చాకులు, , బజ్జీలు వేయించే జాలితో విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచినారని సి.ఐ వివరించారు. ఈ విషయమై బాధితుడు రఫీక్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుల కొరకు ప్రత్యేక బృందాలతో గాలిస్తుండగా ఆగస్టు 31న సాయంత్రం 5–20 గంటలకు నిందితులు ఫయాజ్ అలియాస్ యం.డి ఫయాజ్ మునవర్‌తో పాటు మిర్జా షౌకత్, సదాక్ అలియాస్ మొహమ్మద్ సాదిక్, యండి అర్షద్, యం.డి జమిల్‌అన్సారిలను అరెస్ట్‌చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ నర్సింహ్మరావు తెలిపారు.

# పొంగిపొర్లుతున్న మెడిగడ్డ– శంకర్‌కొండ కత్వ వాగు

▸▸ ప్రమాదాల నివారణకు రాకపోకలు నిలివేసిన ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ ▸▸ అసంపూర్తి వంతెనతో ప్రతి యేటా వర్షాకాలంలో ఇబ్బందులు తప్పడం లేదంటున్న స్థానికులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): ఆమనగల్లు మండల వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మండల పరిధిలోని మేడిగడ్డ – శంకర్‌కొండ గ్రామపంచాయతిల మధ్య కత్వ వాగు పొంగిపొర్లుతున్నది. ఈ మేరకు ప్రజలు, వాహనదారులు ప్రమాదాల బారినపడకుండ ఆదివారం ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు స్థానిక గిరిజన నాయకులతో కలిసి ఈ రహదారిలో వాగువద్ద బారికేడ్లు ఏర్పాటుచేసి రాకపోకలు నిలిపివేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ వెంకటేష్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయన్నారు. వరదనీటి ఉధృతి నేపథ్యంలో వాహనదారులు ప్రమాదకర ప్రయాణాలు చేయవద్దని, వరదనీటిలో ప్రజలు చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. అంతేగాకుండ యువత సోషల్‌మీడియా సెల్ఫీలు, రీల్స్ కొరకు వాగు వద్దకు వెళ్ళొదన్నారు. అదేవిధంగా వ్యవసాయపొలాలకు వెళ్ళే రైతులు, కూలీలు వరదనీటి తో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ మేడిగడ్డ–శంకర్‌కొండ గ్రామపంచాయతిల మధ్య కత్వ వాగుపై వంతెన నిర్మాణం అసంపూర్తిగా ఉండడం మూలంగా ప్రతియేటా వర్షాకాలంలో తమకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వంతెన నిర్మాణం పూర్తిచేసేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపాలని వారు కోరారు. వాగువద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటుచేసిన సమయంలో ఎస్.ఐ వెంకటేష్‌తో పాటు ఏ.ఎస్.ఐ బాల్ రెడ్డి, కానిస్టేబుళ్ళు ప్రవీణ్, ఇబ్రహీం, మల్లేష్, శివకుమార్, గిరిజన సంఘాల నాయకులు విజయ్ రాథోడ్, సురేష్., భాస్కర్, సిద్దు, రాజ్‌కుమార్ తదితరులున్నారు.






# విశ్వహిందూ పరిషత్ ఆత్మీయ సమ్మేళనం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సరూర్నగర్ కట్ట సమీపంలోని భవాని శంకర్ ఆలయం, విశ్వహిందూ పరిషత్ వివేకానంద జిల్లా వివి నగర్ ప్రఖండ యొక్క ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో వి.వి నగర్ ప్రఖండ అధ్యక్షుడు కళ్ళెం మధుసూదన్ రెడ్డి మరియు ప్రఖండ కార్యదర్శి కీర్తి అనంత చారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలుకూరి రాంరెడ్డి ,వనపర్తి రమేష్ లు హాజరైనారు. ముఖ్య వక్త గా గణపురం రాజేశ్వర్ రెడ్డి వ్యవహరించగా ప్రాంత సహకార్యదర్శి, ప్రాంత సంస్కార శిక్షణ ప్రముఖ మల్లి ఖార్జున్,మరియు జిల్లా , ప్రఖండ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంషాబాద్ వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షం పొంగిన ఈసీ వాగు





శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : గత రెండు రోజులుగా శంషాబాద్ వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా మండల వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది, దీంతో శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కాముని చెరువు అలుగు పొంగి పొర్లుతూ ప్రవహిస్తుంది. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కాలనీలు నీటితో ప్రవహిస్తున్నాయి. రోడ్లన్ని బురదతో చిత్తడిగా మారాయి. శంషాబాద్ మండల పరిధిలోని ఎంటేరు వాగు–ఈసీ వాగులు ఉదృతంగా ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈసీ పరివాహక గ్రామాలైన సుల్తాపల్లి, కేబిదొడ్డి, మల్కారం, కవ్వగూడ, అమ్దాపూర్ గ్రామాల్లోని పంట పొలాలోకి నాలుగు ఫీట్ల మేర నీరు ప్రవహిస్తోంది దీంతో పొలాలో గులాభి, వరి, కూరగాయల పంటలు నీట మనిగాయి. రాబోయే 24 గంటలపాటు వర్షాలు కురుస్థాయని వాతావరణ శాఖ తెలుపడంతో రైతులు జాగ్రతలు తీసుకోవాలని అధికారులు సుచించారు. వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు సెలవు ప్రటించడంతో పిల్లలు ఇంటికే పరిమితమయ్యారు. ప్రజలు అవసరమైనే బయటికి వెళ్లాలని అప్రమత్తంగా వుంటాలని అధికారులు సుచించారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : ఎడ తె రిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ.. గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవసరమైతేనే ఇళ్లల్లో నుంచి బయటకు రావాలని పిలుపునిచ్చారు.

## వర్షాల నేపథ్యంలో అవసరమైతేనే బయటకు రావాలి

– కాంగ్రెస్ నాయకుడు అంకం శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : ఎడతె రిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్త వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. రోడ్లపై వచ్చే ప్రజలు చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు. అవసరమైతేనే బయటకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో అత్యవసర సేవలను ఏర్పాటు చేసిందని తెలిపారు.

# పొంగి పొర్లుతున్న మంజీరా

- దుర్గామాత ఆలయం మూసివేత.
- రాజగోపురంలో పూజలు.
- ఏడుపాయల్లో స్వయంగా పరిస్థితి సమీక్షిస్తున్న జిల్లా ఎస్పీ.





పాపన్నపేట మేజర్ న్యూస్ : శనివారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మంజీరా నది పొంగిపొర్లుతుంది . దీంతో వనదుర్గ ప్రాజెక్టు పరవళ్ళు తొక్కుతూ, దుర్గామాత ఆలయం ముందు నుండి నిజాంసాగర్ వైపు పరుగులిడుతుంది, ముందు జాగ్రత్త చర్యగా ఆదివారం మధ్యాహ్నం ఏడుపాయల వన దుర్గ మాత ఆలయాన్ని మూసివేసి వేశారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు. ఏడుపాయల ఆలయాన్ని ఉదయాన్నే తెరిచి భక్తులకు దర్శనం కల్పించారు, అనంతరం ఆలయ ముందు నుండి స్వల్పంగా మంజీరా ప్రవహించడంతో భక్తులకు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని ఆలయ సిబ్బంది ఆలయాన్ని మూసివేశారు. ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు. వర్షాలు ఇలాగే కురిస్తే ఆలయం ముందు ఉన్న బ్రిడ్జి పై నుండి మంజీరా పొంగిపొర్లే అవకాశం ఉంది. ఆదివారం సాయంత్రానికి బ్రిడ్జి కింద నుండి మాత్రమే నీళ్లు వెళుతున్నాయి. వర్షాలు తగ్గి మంజీరా శాంతించేవరకు రాజగోపురంలోనే పూజ నిర్వహిస్తామని ఆలయ ఈవో చంద్రశేఖర్ వెల్లడించారు. ఇది ఇలా ఉండగా ఏడుపాయలల్లో ఎలాంటి ప్రమాదకర సంఘటనలు చోటు చేసుకోకుండా ఏకంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, స్వయంగా డిఎస్పి తో సహా తమ పోలీసు సిబ్బందితో ఏడుపాయలకు చేరుకొని ఏడుపాయల లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్ తో పాటు మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఏడుపాయల సిబ్బందితో సమీక్షిస్తున్నారు. భక్తులెవరు రాజగోపురం ముందుగా భారీకేడ్లు దాటి ఆలయం దిక్కు వెళ్ళొద్దని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

# భారీ వర్షానికి వాగులు తలపిస్తున్న రోడ్లు, మురికి కాల్వలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల వ్యాప్తంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి, దింతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి, అలాగే రోడ్లపై,మోరీలలో వర్షపు నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి,రాయికోడ్ లో ప్రధాన రహదారి దగ్గర మోకాళ్ళ లోతు భారీగా నీరు చేరి పలువురి ఇళ్లలోకి నీళ్లు రావడం జరిగింది దింతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు,ఇంతకింతకు నీరు ఎక్కువగా రావడంతో మెయిన్ రోడ్డుపై నుండి వెళ్లడం జరిగింది,ఈ సమస్య అధికారుల దృష్టికి వెళ్లడంతో స్పందించి పంచాయతీ సిబ్బంది చే ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి సంగమేశ్వర్ పర్యవేక్షణలో నీళ్లు సజావుగా వెళ్లేందుకు పనులను చేయడం జరిగింది.

# శిధిలావస్థకు చేరిన గృహాలను వెంటనే ఖాళీ చేయాలి

## కమీషనర్ ఆశ్రిత్ కుమార్

- అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలి.
- నీరు నిలువ ఉండకుండా చూడాలి.
- సేంద్రియ ఎరువులను వెంటనే విక్రయించాలి.





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ పలు ప్రాంతాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ లతో పర్యటించారు. బుస్సాపూర్ లోని రిసోర్స్ పార్క్ యందు నిర్వహణ సరిగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ పునః సంవిధాన కేంద్రం, డి ఆర్ సీ సి తడి చెత్త ద్వారా తయారయ్యే బయో గ్యాస్ ప్లాంట్ లను మరియు సిద్దిపేట పట్టణంలో వెలువబడుతున్నటువంటి తడి చెత్త ద్వారా తయారవుతున్న సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించారు. వ్యర్థపు బట్టలను దహనం చేసే ఇన్సినరేటర్ ని వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు.రిసోర్స్ పార్క్ లోకి వచ్చే మార్గంలో ర్యాంప్ నిర్మాణం చేపట్టాలని అధికారులని ఆదేశించారు. ఇర్కోడ్ వద్ద గల మాడర్న్ స్లాటర్ హౌజ్ నిర్వహణను పరిశీలించారు. సిద్దిపేట పట్టణంలో మాంసం విక్రయదారులు మేకలను,గొర్రెలను వదించుటకు అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకొచ్చినటువంటి స్లాట్ హౌస్ లో మాత్రమే మేకలు, గొర్రెలను వధించేల చూడాలని సానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. వాటి వ్యర్థాల ద్వారా తయారవుతున్నటువంటి గ్యాస్ రియాక్టర్ ట్యాంక్ లను సైతం పరిశీలించారు.సిద్దిపేట పట్టణంలోని శివారు ప్రాంతాల్లో చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. పట్టణ శివారు ప్రాంతాల్లో చెత్తను వేయకుండా చూడాలని ప్రతి రోజూ ఉదయం వచ్చే చెత్త వాహనానికి మాత్రమే చెత్తను ఇచ్చేలా చూడాలని అధికారులని ఆదేశించారు. చుట్టూ పక్కల వినాయకుని విగ్రహ తయారీదారుని వ్యర్థాలు ఉండటం గమనించి అతడిని పిలిచి మరోసారి ఇలా వ్యర్థాలను వేయకూడదని సున్నితంగా హెచ్చరించడం జరిగింది. లింగారెడ్డి పల్లి లోని కంపోస్టు యార్డ్ లో సేంద్రియ ఎరువు తయారీ పరిశీలించారు. ప్రతిరోజు కంపోస్టు యార్డ్ కి ఎంత తడి చెత్త వస్తుంది ఎంత ఎరువు తయారీ అవుతుందని అడిగి తెలుసుకున్నారు. తయారైన సేంద్రియ ఎరువును ఎప్పటికప్పుడు విక్రయించాలని ఆదేశించారు. అధిక వర్షాల కారణంగా పట్టణంలో నీరు నిలిచే లోతట్టు ప్రాంతాలలో పర్యటించారు. పట్టణంలో వర్షాల కారణంగా ఎక్కడా కూడా నీరు నిలిచిపోకుండా యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు. గురు కృప కళాశాల వద్ద పెంకుటిల్లు వర్షాల కారణంగా గోడ కూలిపోవడంతో భయాందోళనకు గురై వెంటనే కమిషనర్ కి తెలపడంతో ఆయన వెంటనే సంబంధిత స్థలానికి చేరుకొని రోడ్డుపై పడినటువంటి గోడ మట్టిని తొలగింపజేసి వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. పట్టణంలో శిథిలావస్థకు చేరిన గృహాలలో ఎవరు కూడా నివసించకూడదని శిథిలావస్థకు చేరిన గృహాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది వార్డులలో పర్యటిస్తూ శిథిలావస్థకు చేరిన గృహాలలో నివాసితులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై కిష్టయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని ప్రజలు భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై కిష్టయ్య తెలిపారు ఆదివారం నాడు ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షాలు కురుస్తున నేపథ్యంలో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రాకూడదని ఎస్సై కిష్టయ్య తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. మండలంలోని కుస్నూర్, ఇటికేపల్లి తదితర గ్రామాలలో వాగు వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నది కాబట్టి ఎవరు కూడా వెళ్లరాదని అన్నారు.విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, ముట్టుకోకుండా ఉండాలన్నారు. మట్టిగోడల ఇండ్లు పాతబడ్డ శిథిలా వ్యవస్థకు చేరిన ఇండ్లలలో ఎవరు ఉండరాదని తక్షణమే ప్రభుత్వ పాఠశాలల భవనాలకు లేదా ఇతర భవనాలకు వెళ్లాలని సూచించారు. పిల్లలను ఎక్కడికి వెళ్లకుండా తల్లి తండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంట్లో కరెంట్ స్విచ్ బోర్డు వేసేటప్పుడు తడి చేతులతో ముట్టుకోవదని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ శాఖ వారికి తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 కాల్ చెయ్యండి లేదా 8712656770 కాల్ చేయాలని అన్నారు. ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని వారు తెలిపారు.

# 2న ప్రజావాణి కార్యక్రమం రద్దు, విద్యా సంస్థలకు సెలవు

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి : భారీ వర్షాల నేపథ్యంలో ఈ నెల 2న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దుతో పాటు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో సోమవారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున అందరి శ్రేయస్సు దృశ్య, విద్యార్థిని, విద్యార్థులకు, ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు కలగద్దు అనే ఉద్దేశంతో సెప్టెంబర్ 2 వ తేదీ సోమవారం, జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు,
జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. ప్రస్తుత భారీ వర్షాల దృష్ట్యా అత్యవసరం అయితే తప్ప ఎవరు బయటికి రాకూడదని, ప్రజల రక్షణ కొరకు అధికార యంత్రాంగం నిరంతరం శ్రమిస్తుందని, ప్రజలు భయాందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రజలు అత్యవసర పరిస్థితులల్లో ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం. 08455-276155 ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర సేవలు నిమిత్తం ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు.